# ఫాన్సీ డ్రెస్సు

**యస్. వి. లక్ష్మి**

కథ లెందుకూ రాయడం. ఒకరికి హితోపదేశం చేసేందుకా, ధన సంపాదనకా, ప్రాణ పొయ్యేందుకా లేక యెవరినైనా దుయ్యబట్టేందుకా ఇల్లా ఆలోచిస్తూ యీజీచైర్‌లో కూచున్నా. పదింటికల్లా మా ఆయన భోంచేసి ఆఫీసుకూ, ఇద్దరు పిల్లలూ బడికీ పరుగెత్తితే యిక సాయంత్రందాకా అంత యింట్లో నే నొక్కర్తినే. అయితే, మానాన్న కాస్త ఇంటరుదాకా చదువు చెప్పించాడు గనక ఆ పుస్తకమూ ఈ పుస్తకమూ చదువుకుంటూ ఏదో పత్రికలకు కథలు వ్రాసుకుంటూ కాలక్షేపం చేస్తుంటాను. మరి యివ్వాళేదో కథ మొదలు పెడదామనుకుంటే యెందు కీ కథలు వ్రాయడం అనే సందేహం వచ్చి ప్రశ్నా పరంపరలు బయలుదేరినవి. ఎన్ని కథలు నేను వ్రాస్తున్నా, ఎన్నిసార్లు బతిమాలుకున్నా ఒక్క కథయినా మా ఆయన చదివిన పాపాన పోలేదు. ఆయన కెప్పుడూ ఆఫీసూ, ఆఫీసరు—ఈ రెండే ముక్తీ, మోక్షమూను. ఏదో భోంచేయడం, ఆఫీసుకు పరుగెత్తడం రాత్రవడం తెల్లారడం—ఇదే దినచర్య. పునరపి జననం పునరపి మరణం అనే మాట అక్షరాలా సత్యం అయినా మరోరుమాత్రం చేసేదేమి టింతకంటె. భాగవతంలో చెప్పినట్లు "కారే రాజులు రాజ్యముల్ గలుగరే.....వా రేరీ సిరి మూటు గట్టుకొని పోవంజాలిరే" అన్నట్లు ప్రపంచం తీరే అంత.

సరే నా ఆలోచన కథలు వ్రాయడాన్ని గురించి. అసలు ఎవరు ఏం రాసినా తన అనుభవాన్నే తన రాతల్లో ప్రతిబింబింపచేస్తాడని మా తెలుగు మేష్టారు ఎప్పుడో అన్నమాట జ్ఞాపకాని కొచ్చింది. అందుకనే పత్రికల్లో కథలు చదువుతూంటే ఒక్కొక్కప్పుడు మా సంసారం సంగతే ఎవరో చూసి వ్రాసినట్లుగా ఉంటుంది. అయితే, పేరు చూస్తే మా యెరిగిన మనిషిగాదు. మారుపేరు పెట్టుకొని వ్రాశాడేమో!

పైగా లోకం కబుర్లకి తలా తోకా లేదు. మా పక్కింటి ఆఫీసరు మువ్వయి యేండ్ల క్రిందట పెళ్ళాడి అయిదారుగురు పిల్లల్ని కని లక్షణంగా కాపురం చేస్తూంటే ఆయన పెళ్ళాం అసలు పెళ్ళాం కాదనీ, ఆమె కులం వేరు, ఆయన కులం వేరు అనీ ఇల్లా ఎన్నెన్నో చెప్పుకుంటారు లోకులు. పాపం! ఆయన పెళ్లినాటి ఫోటో ఎన్లార్జి ముప్పై ఏళ్ళయినా చెక్కు చెదరకుండా ఉన్నవి. నేను ప్రత్యక్షంగా చూడను కూడా చూశాను. అయితే ఎందుకీ కింవదంతి? కాని నిప్పులేంది పొగ ఉంటుందా అనీ, కాస్త మాస్తే అందులో సత్యం ఉండకపోదనీ అభిప్రాయం అయింది.

ఆమధ్య ఒకావిడ ఏదో పనిమీద మా యింటికొచ్చి వన్ని విషయం అడిగింది, చిత్రంగా చెయ్యి గడ్డంకింద పెట్టుకొని. "ఏమో నా కేం తెలుసు పాపం పుణ్యం భగవంతుడికి తెలియా"లని నేనంటే, "నీ కడుపులోనే దాచుకోవమ్మా చెప్పక పోతే" అని మూతి తిప్పుకుంటూ పోయింది, ఆవిడ కొంపేదో మునిగినట్లు.

ఇల్లాంటి ప్రవాదాలను విని కథలు వ్రాస్తుంటారు కొందరు. రాసినందువల్ల ప్రయోజనం కొంతవరకు సంఘాన్ని తీర్చిదిద్దడానికే అయి ఉంటుంది. అయినా లోకాని కో దారీ తెన్నూ లేదు. ఆ పంతులమ్మకేం పొయ్యేకాలం. తీరా ఉద్యోగానికని ఆ వూరు పోయి నలుగురు పిల్లలున్న మొగాణ్ణి పెళ్ళాడుతుందా! అతగాడు మాత్రం ఓ పెళ్ళాముండి ఆ యిల్లాలుకు బిడ్డలను కంటూ యీ యేడుపేమిటి? అంటూంటే ఒళ్ళు జలదరిస్తుంది. అయితే యిది ప్రేమ అని వాళ్ళ సమాధానం. మరి కట్టుకున్న పెళ్ళానికి బిడ్డలను కనే ఆ ప్రేమేమిటి? ఇందులో ఉండే కళారహస్యం ఏ కళాపిపాసి చెప్పగలదు? అయినా ఒకళ్ళమేడిస్తే నా కెందుకు. కందకు లేని దురద బచ్చలికని వూరుకోక దీన్నాధారంగా చేసుకొని ఓ కథ రాయడం. ఈ కథ చదివి వాళ్ళు బంధనం తెంచుకుంటారనే కథకుడి వూహేమో!

ఆమధ్య 'ఆంధ్రప్రభ'లో ఓ పిల్లో పిల్లాడో పేరులేదు గాని కాలేజి లెక్చరర్లు ఆడపిల్లలవెంట బడుతున్నారనీ, బస్సులదగ్గర కూడా కాస్తున్నారనీ యేమేమో వ్రాస్తే పాపం కొందరు మగాళ్ళకి కోపం వచ్చి, లెక్చరర్లు అంత అసభ్యంగా ప్రవర్తించరని ఆ వ్యాసాన్ని సత్యదూరం చేయడానికి ప్రయత్నించారు. అంత ఎమ్మే పాసయి అరిషడ్వర్గాన్ని జయించలేరా అని వారి అభిప్రాయం. ఎమ్మే చదువుకూ అరిషడ్వర్గజయానికీ అంత సన్నిహిత సంబంధం ఉంటుందని వారి విశ్వాసంగాబోలు! మరి ఆ మధ్య వాళ్ళే యేదో అసభ్యంగా ప్రవర్తిస్తే చావ చితక్కొట్టారనీ, దాంతో అందరికీ ఒకేసారి జ్వరాలొచ్చినయ్యనీ వూరు వూరంతా కోడై కూసిందే.

ఇల్లా కూచున్నకొద్దీ ఆలోచనా పరంపరలు ఓదాని తరవాతోటి అల్లా దొర్లుతూ బుర్రని వేడెక్కిస్తున్నవి. ఇవే కథలు. ఇవ్వి యిల్లా కథల క్రింద వ్రాస్తే వాళ్ళని పరిహసించినట్లుగా. అయితే వూరు వూరంతా తెలిస్తే పరిహాసం కానిది పత్రికల్లో వ్రాస్తే వచ్చే అధిక పరిహాసమేముంది లెండి. ఇల్లా వ్రాస్తే సంఘాన్ని దిద్దడానికో అవకాశం ఉంటుందని ఆ కథకుని అభిప్రాయమై ఉండొచ్చు. అని ఏదో సమాధానం చెప్పుకుంటూ కళ్ళుమూశాను నిద్రపట్టుతుందేమో కాస్సేపని.

ఇంతలో సైకిల్ బెల్ మోగింది బయట. ఏ టెలిగ్రాం సాయిబో అని ఉలిక్కిపడి లేచాను. మా ఆయనే ఆఫీసునుంచి వచ్చారు. ఇదేమి టిలా వచ్చారు? నే నేం చేస్తున్నానో అని అనుమానించి వచ్చారా, లేక బదిలీ గిదిలీ మళ్ళీ యేమైనా పిడుగు పడిందా అని గాబరాతో తలుపుతీశాను.

"లక్ష్మీ! యివ్వేళ మా యస్. జి. ఓల కాన్ఫరెన్సు. శ్రీమతి హంస మెహతా ప్రెసైడ్ చేస్తున్నారు. స్పోర్ట్సు, ఫాన్సీడ్రెస్సు, మనిషి కోతి అని నాటకమూ—అన్నీ బలే బాగుంటుంది. మా ఆఫీసరు భార్యే బహుమతులు పంచిపెట్టుతుంది. నువ్వు తప్పకుండా రావాలి మరి త్వరగా వంటచేసి" అని హడావుడిగా చెప్పుతున్నా రాయన.

"ఇంకేం కడుపు నిండింది. మీ ఆఫీసరుగారి భార్యామణి వస్తే. గుండె రెండంగుళాలు లోతుకు పీక్కుపోయి దగ్గుకుంటూ ఆవిడ ప్రైజులియ్యడం మీలాంటివారంతా ఆవిడగారికి నమస్కారాలు చేస్తూ వాటి నందుకోవడం ఓహో ఏమానందం. అంత చూచే భాగ్యానికి నోచుకోలేదులెండి. అయినా సన్మానించేందుకే యీ ఎండలో పడి వచ్చారా స్వామీ' అన్నాను మహా కోపముప్పు.

"అదిగాదోయ్ నీకన్నీ వేళాకోళాలే. మా ప్రెసిడెన్ ఇల్లా పోతున్నది. వూరికే యిందాకా వచ్చాము గదా అని నిన్ను పలకరించిపోదామని వచ్చాను. ఏమో నీ కథారచనకు అడ్డువచ్చానని ఏమన్నా ఉందా."

"కథా లేనాలేదు ఏమీలేదు. ఎప్పుడో ఓసారి యేదో వ్రాస్తే అన్నమానం అదే పట్టుకుంటారు. నాకేం వూహా లొస్తాయి రాసేందుకు మహామహా ఎమ్మేలు పాసయిన మీరంతా ఆఫీసర్ల చుట్టూ బలాదూరు తిరుగుతూంటే."

కేశముల సౌందర్యాభి వృద్ధికి
కాష్మీర్-కుసుమ్
ఇష్టమైన వాసనలో నాణెమైనది
సుగంధ చర్మరక్షణ మలామ్
సాంటలక్స్
దురద, గజ్జలు, కాళ్లు, మొటిమలకు
కస్తూరి బత్తులు
ఫ్లవర్ ధూప్
కాలము కావడుకు
పునుగు-అంబర్ బత్తి
సాండల్ ఫేస్ పౌడర్
నంజన్‌గూడు-పండ్లపొడి
ఫ్యాక్టరీ వారి
నమ్మకమైనట్టి ఆయుర్వేద ఔషధములు.
యునైటెడ్ కన్సర్న్స్, మద్రాసు—1.
బ్రాంచీలు: హైద్రాబాద్, విజయవాడ.

... అయినచుట్టూ తిరక్కపోతే ... తెలుసున్నా మన్నులో కలిసిపోవాలి ... నగ్నరహస్యం. అయితే ... బాగా ఉంటుంది లక్ష్మీ."

... రాను. చదువుకునేప్పుడు కాలేజీలో ... చూసి చూసి విసుగేసింది. ఈ ... వాళ్ల క్లిష్టమైన వాళ్లకే యిస్తారు. ... విలువగలిగినవీ, ఉపయోగించేవీ వారి కిష్ట ... వారికే ముట్టచెప్పుతారు. నే చదువుకునే ... మా ప్రిన్సిపాలు కూతురో డొక్కి ఉండేది. గెలిచినా లేకున్నా అన్నీ దానికే యిచ్చేవాడా గేమ్సు మాస్టరు. ఆ పిల్లకు పెళ్లిగీత లేదన్నారు గాని కాపరానికేపోతే సంసారానికి సరిపొయ్యేన్ని ఎవర్ సిల్వర్ గిన్నెలు సంపాదించింది. ఈ బూటకాలింకా ఎన్నాళ్లు చూసేది. నేను రాను"

"నీ కేదో కడుపుమంట ఇల్లా వెళ్లబోసుకుంటున్నావు గాని మా యన్. జీ. ఓల దాంట్లో యిల్లాంటి పక్షపాతాలు జరగనే జరగవు."

"అయితే మీకా గవర్నమెంటువారు ఐదో ఎదో పారేస్తే యీ మీటింగులకు స్వస్తి అన్నమాట."

"ఉదర నిమిత్తం బహుకృతవేషం" అందుకేగా యీ గొడవ వాళ్లిచ్చే దుందో లేదో గాని చందాలకీ వాటికీ పది రూపాయలదాకా మన జేబులోంచి జారిపోయినది. నే పోతా లక్ష్మీ. సాయంత్రం టీపార్టీ అదీ ఉంది. పిల్లల్ని కూడా స్కూలునుంచి అక్కడికే రమ్మన్నా. నేను బాగా పొద్దుపోయి వస్తా. కాస్త మంచిపిల్లవిద్దూ."

జై జై లుకొట్టి గొంతెక్క డారిపోయిందో పాపం వేసంకాలం కూడా అమకొని కూజాలో నీళ్లు తెచ్చిచ్చాను. తాగి ఆ సైకిల్‌మీదే పరుగెత్తారాయన.

పొట్టకోసం ఎంతబాధ పడాలిసి వస్తూన్నది. మరి ఉత్తరక్షణం మనదికాదు అనే వేదాంతం మావారి ఆఫీసు ఆరాటం అన్నీ తలుచుకుంటూ తల్తోపేస్తి యీజీచైర్లోనే కళ్లుమూశాను ఎప్పుడు నిద్రపట్టిందో కళ్లు తెరిచి గోడమీద గడియారం కేసి చూశాను ఠంగున నాలుగున్నర కొట్టింది బైట ఎవ్వరోమనిషి సుబ్బి గుమ్మందగ్గరే కూచుంది

"తెలుగూడదే యిల్లా కూచోకపోతే సుబ్బీ" అంటూ తలుపు తెరిచాను నిద్రబద్ధకంతో ఆవలిస్తూనే.

"ఏమోనమ్మా మీరు కోప్పడతారేమో" అని అట్టే కూ ఎరుచాను. ఇయ్యేళ మా మామ చినిమాకి తీసికెళ్తానన్నాడు యేగిరం పోవాలి అంటూ చీపితోఇల్లు వూడుస్తున్నది నేను కుంపటి వెలిగించి కాఫీనీళ్లు పెట్టాను. పిల్లలిద్దరూ ఆయనా మీటింగులోనే ఉంటామన్నారు. న నొక్కదాన్నే గనుక కాఫీతేసి తాగి రెండుచుక్కలు మిగిల్చి సుబ్బికిచ్చాను. అది తాగి పాత్రలు తోమేందుకు ... ... పోయింది ఆ పొయ్యిమీదే అన్నం పడేసి ... కూచున్నాను. అయిదున్నర కొట్టింది ... యింటిలోనే ...



పొలం నుండి.... —చిత్రం: కుమారి దుర్గా కాట్రగడ్డ

ఎవరో ఒకాయన గడ్డం నల్లగా దుబ్బుగా పెరిగుంది. సిక్కులలాంటి తలపాగా, కళ్లకు నల్లటి గుండ్రంగా చక్రాల్లా ఉండె అద్దాలూ, చేతులో తోలుసంచీ ఒకటి పట్టుకొని మెల్లగా అడుగులేసుకుంటూ వస్తున్నాడు నా వేపుకె. ఎవరు చెప్మా లని పరకాయించి చూచాను ఎన్నడూ మా యింటి కొచ్చిన మనిషిగా లేడతడు బయట వెళ్తున్నా ఆ దుబ్బు గడ్డంలోనూ నల్ల కళ్లద్దాల్లోనూ ముఖం మునిగిపోవడం మూలాన గుర్తుపట్టడానికి వీలే లేకపోయింది ఎవడో మందుల యేజంటేమో అనుకుంటూండగానే వాడు దగ్గిరకు వంగి పడుతూ వచ్చి ఎచ్చీ రాని తెలుగులో "అయ్యగారు ఉండిరా" అన్నాడు. "లేరు. ఆఫీసునుంచి యింకా రాలేదు" అని నేను తలుపు దగ్గరకు వెళ్లాను లేచి

"ఫరవాలేదు కూకుండి కూకుండి" అంటూ వాడు తోలు సంచీతో అరుగుమీద కూలబడ్డాడు.

వీ డెవడు ఈమధ్య యిల్లాగే మొగాళ్లు యింట్లో లేకుండా చూచి ఒంటరిగా ఆడవాళ్లుంటే వాళ్ల మెళ్లో గొలుసులు లాక్కెళ్లడమూ, కత్తి చూపించి డబ్బు దొంగిలించడమూ పేపర్లలో చదివాను అల్లాంటి బాపతేమో వీడు అనుకుంటూ పోస్తూన్న చెమటలు తుడుచుకుంటున్నాను. కాళ్లు కొంచెం వణకడం మొదలెట్టేయి. తలుపు ఓరగావేసి నిలబడ్డాను సుబ్బి లోపలకొస్తే బావుండుననిపించింది.

"భయపడద్దు తల్లీ, భయపడద్దు ... బిడ్డా చెల్లీ ఉండాది మీ యిద్దరు ... యాడికి పొయ్యారు. ఓ తెలిసింది ... గాంధీ దగ్గర మీటింగుకో ఉండారు. ... ...

"ఇదేమిటి. వీడి కెల్లా తెలుసు మా కిద్దరు బిడ్డలనీ, వాళ్లు మీటింగులో తండ్రిదగ్గర ఉన్నారనీను. అయితే ఆఫీసులో మావారిని కలుసుకునే వచ్చాడా వీడు. మరి అయ్యగారుండిరా అని మొదట అడిగాడే. ఏదో కొంపమునిగేట్టుంది దేవుడా" అనుకుంటూ అల్లాగే నిలబడిపోయ్యాను. ఇంతలో తోమిన పాత్రలు లోపలికి తెస్తున్నది సుబ్బి. వీడు చూడకుండా ఓచేత్తో దానికి సైగచేసి మూలనున్న రోకలిబండ తెమ్మన్నాను. అది కిటికీలోంచి ఈ గడ్డంవాణ్ణి చూసి విషయం గ్రహించింది మోటుదైనా. ఇనపపొన్ను ఉన్న రోకలిబండ పట్టుకొని అడుగులో అడుగేసుకుంటూ వచ్చి గోడచాటున నక్కింది. నాకొంత ధైర్యం యేర్పడింది.

"తల్లీ యేం బయప్పడాకమ్మా. మేం బవానీ ఉపాసనసేస్తాం. జై బవానీ. కర్మపిశాచి ఉంది తల్లీ మాకు. సెయ్యిసూసి సెప్తాం యేది యెట్టా జరుగుతుందో. బాబుగారు మీటింగులో యేషం యేశారు. బహుమతి వచ్చింది. జై మహాకాళీ, రెండుదినాలల్లో మీ అమ్మగారు పడమటి దిక్కుండి వస్తాండిరి" అంటూ మెల్లిగా తోలుసంచిలోంచి లేచి వంగి నాదగ్గర కొస్తున్నాడు. మా అమ్మ వస్తానని రాసిన ఉత్తరం వీడికెల్లా తెలిసింది. అంతా చూస్తుంటే పత్రికల్లో రాసే కథల్లా ఉంది వీడి వాలకం వీడి వేషమూను అనుకుంటూండగానే దగ్గర కొచ్చాడు. సుబ్బి రోకలిపొన్ను వీడికి పెట్టి రెడీగా ఉంది. ఒకే ఒక్క దెబ్బతో రెండు చెక్కలవాలి వీడి బుర్ర. అసలే అది మోటుజాతిది. "సెయ్యి సూపుతల్లీ బయప్పడాకమ్మా" అంటూ ఓకాలు గడపవతలా ఓకాలి గడపయితలా ఉంచి వంగాడు. బాగా రెండు కాళ్లూ లోపలికొస్తేగాని దెబ్బతో నడుం విరగ్గొట్టేందుకు వీల్లేక సుబ్బి సమయంకోసం కాచుకుని ఉంది.

"ఇద్దరు బిడ్డలూకాక కడుపులో మరో బిడ్డ ఉండాది తల్లీ చిన్న లక్ష్మీదేవి" అన్నాడు.

"ఓరి వీడిల్లు బంగారంగానూ అంతా నిజమే చెప్తున్నాడే.నాపేరు వీడికెల్లా తెలిసింది"అంటూ పైటా చీరా సర్దుకుంటున్నాను.

"అయ్యగోరు కష్టజీవి తల్లీ. కాలితప్పడమే గాని పైసా జాస్తీ వచ్చే గీతలేదు. తాయెత్తు ఉంది. జై భవానీ" అంటూ ఎగిరి నా రెండు చేతులూ పట్టుకోబోవడం, నేను చెంగున గదిలోకి పరుగెత్తి తలుపు వేయబోవడం రెప్పపాటులో జరిగింది. వాడు బలమైన వాడవడంచేత యిల్లా నేపోతానని ముందే వూహించి నాకంటె పై జంపులో గదిలోకి పోయి నన్ను పట్టుకొని తలుపేయ బోయ్యాడు. బుర్ర బద్దలు కొట్టడానికి వాలకం చూస్తున్న సుబ్బి కూడా మాతోటే పరుగెత్తుకొచ్చి తలుపు పడకుండా రోకలి అడ్డం పెట్టింది.

చూస్తావేమి సుబ్బీ, బాదేయ్ అని కేకేశాను. సుబ్బి తలుపు తోసుకొని లోపలికొచ్చి "ఆరి నిబండపడా" అంటూ రోకలెత్తింది. ఆ రోకలి పొన్నుతో బుర్ర రెండు చెక్కలుగాపోతున్నది ఒక్కక్షణంలో. వాడది కనిపెట్టి ఎగిరి ఓచేత్తో రోకలి పట్టుకొని మరోచేత్తో గడ్డమూ తలపాగా నల్లకళ్లద్దాలూ గబగబా లాగేశాడు.

"బాబుగారిమొహ్మాయే" అంటూ కడుపు ఉబ్బేట్టు నవ్వుకుంటూ సుబ్బి పరుగెత్తుకు వీధిలోకి పోయింది.

"ఏం లక్ష్మీ భయపడ్డావా" అంటూ మావారు కిందబడిన తోలుసంచీ యెత్తుతున్నారు.

"చాల్లెండి మీ ఫాన్సీడ్రెస్సూ మీరూను. మనిషినంత హడలగొట్టే సరసం" అని నేను పైటకొంగుతో చెమట తుడుచుకుంటున్నాను.

"ఏం ఎందుకంతభయం. చూడు ఫాన్సీడ్రెస్సు తెప్పించి యీ లెదర్ బాగూ ఇందులో ఉండే యీ ట్రే" అంటూ చక్కని ఎవర్ సిల్వర్ ట్రే "గుడ్‌లక్" అనే అక్షరాలు మధ్య చెక్కింది చూపించారు తనకు వచ్చిన ప్రథమ బహుమానం అంటూ. "మీ ఫాన్సీడ్రెస్సు బహుమతి దేవుడెరుగు. అన్యాయంగా బుర్ర బద్దలైపోయి ఉండును సుబ్బి దెబ్బవేసివుంటే. నయం లేచిన వేళాశేషం" అంటూ బయటకొచ్చాను.


# తరచుగా మూత్ర విసర్జన

తరచుగా మూత్రం విసర్జించడం ప్రమాదకరమైన చిహ్నం. అది శరీర తత్వాన్ని ధ్వంసం చేయడమే కాకుండా, రోజు రోజుకూ రోగిని మృత్యు సమీపానికి తీసుకవస్తుంటుంది. ఆరంభంలో శారీరకంగా కాని, మానసికంగా కాని శ్రమపడడానికి అయిష్టత, నడుం నొప్పి, దృష్టి మాంద్యం, తొడలవద్ద తిమ్మిరి, సర్వసాధారణంగా బలహీనత మొదలైన లక్షణాలు కనబడుతూ వుంటవి. ఈ లక్షణాలు గోచరించడంలోనే తగిన చికిత్స చేయకపోతే, వుత్తరోత్తరా అమిత దాహం, ఆకలి, నోరు, గొంతు ఎండుకపోవుట, దురద, కాళ్లలో సంకపువా బరువు తగ్గడం, శరీరమంతా పొట్లు, కీళ్లుండడం,, కళ్ళసార, టి. బి., కురుపులు, రాచుతటం, ఆదితర తీవ్ర వ్యాధులకు గురి కావలసి వస్తుంది. "వీనస్ చారం" బిళ్లలు వాడి వేలాది మంది శమనం పొంది మృత్యువాత పడకుండా తప్పించుకొన్నారు. "వీనస్ చారం" బిళ్లలు ప్రాచీన యునాని వైద్య సిద్ధాంతం ప్రకారం శాస్త్రీయంగా, అరుదైన మూలికలతోను, వనస్పతుల సారములతోను, స్వాభావికమైన క్షారములతోను తయారుచేయబడ్డవి. ఈ చికిత్స మొదలుపెట్టిన రెండవ లేదా మూడవ రోజునుంచే అమిత దాహం తగ్గి తరుచుగా మూత్ర విసర్జన చేయడం నిలిచి పోతుంది. కొద్ది రోజులలోనే మీకు సగానికి పైగా స్వస్థత చేకూరినట్లనిపించును. "వీనస్ చారం" ఖర్చు తక్కువ. నిరపాయమైనది. తీసుకొనడం సులభం. ప్రత్యేక కఠిన పథ్యాలు కానీ, వుపవాసాలు చేయవలసిన అవసరం కానీ వుండవు. రోగులు పుష్టికోసం బలప్రవర్ధకమైన వివిధ పదార్థములను భుజించవచ్చును. కోరిన వారికి పూర్తి వివరాలు కల సాహిత్యం ఇంగ్లీషులో పంపబడును. 50 బిళ్లల ఖరీదు రు. 6.75 న.పై. మాత్రమే.ప్యాకింగు,పోస్టేజిపుచితం.దొరకుచోటు:

వీనస్ రీసర్చి లేబరేటరి,

(A.H.W.)

పో. బా. నం. 587, కలకత్తా.


## హైదరాబాద్

### ఉమ్మడి సంస్కృతి పరిరక్షణ

హైదరాబాద్‌లో ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ మాట్లాడుతూ హైదరాబాద్ వాసులు, నగరంలోని ఉమ్మడి సంస్కృతికి తగిన విధంగా సమైక్యతను, ఓర్మిని, సుహృద్భావాన్ని వ్యక్తం చేయగలరనే ఆశాభావాన్ని ప్రకటించారు.

పక్షం రోజులు జరిగే పౌర దినోత్సవాల సభలో గవర్నర్ ప్రసంగిస్తూ.ప్రజా ప్రతినిధులుగా ఎన్నికైనవారు వోటర్లకు ఎంత సన్నిహితంగా వుండగలరనే దానిని బట్టి ప్రజాస్వామ్యం జయప్రదం కాగలదని అన్నారు. ఈ ఉత్సవాల సందర్భంలో మునిసిపల్ అధికారులు, పురప్రముఖులు ప్రజలకు సన్నిహితమై వారి సమస్యలను అర్థం చేసుకోవా లన్నారు. ప్రజల కోర్కెలను రిజిస్టరు చేయగలరని ప్రకటిస్తే సభకు ఇంకా హెచ్చుమంది వచ్చే వారని నవ్వుతూ చెప్పారు.

సభకు అధ్యక్షత వహించిన ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు పరిసరాలను మెరుగుపరుచుకొని, వానిని శుభ్రంగా వుంచుకొనడానికి ప్రజలు కృషి చేయాలని అంటూ ఈ విషయంలో జరుగుతున్న ప్రచారాన్ని ప్రశంసించారు.

మేయర్ శ్రీ కృష్ణస్వామి ముదిరాజ్, నగరాభివృద్ధి ప్రణాళికలకు హెచ్చు సొమ్మును కేటాయించాలని కోరారు. కర్నూలు రాజధానిగా కేటాయించిన మొత్తాలను హైదరాబాద్‌కు యివ్వాలన్నారు. పౌర సమైక్య సంఘం నాయకులు శ్రీ మనోహరరాజ్, సెక్సేనా, శ్రీ రోషన్ అలీఖాన్ కూడా ప్రసంగించారు. డిప్యూటీ మేయర్ శ్రీ జి. ఎం. కె. లోడీ సందేశాలను చదివి వినిపించారు.